ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం 1 జనవరి 2025




# గుట్ట ఎస్.వీ.ఎన్‌లో నయాసాల్ జోష్...!!

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు .. చిన్నారుల హల్చల్ చూసి ముచ్చట పడిన పేరెంట్స్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: 2025 నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నయా జోష్ తో ఎస్.వీ.ఎన్ స్టూడెంట్స్ చేసిన నృత్యాల హెూరు కనువిందు చేసింది. ఎస్.వీ.ఎన్ చిన్నారులు చేసిన సందడితో పాఠశాల ఆవరణ తడిసి ముద్దయింది. హ్యాపీ... హ్యాపీ న్యూ ఇయర్... వెల్కమ్... వెల్కమ్ న్యూ ఇయర్ ... ఎస్.వీ.ఎన్ కా ధూమ్ తడాకా ధూమ్ తడాఖా అంటూ చిన్నారులు కేరింతలు కొట్టారు ... ట్వింకిల్... ట్వింకిల్ లిటిల్ స్టార్...ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ సూపర్ స్టార్ అంటూ నినదించారు. ఎస్.వీ.ఎన్ యంగ్ డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ డైరెక్షన్ లో రూపొందించిన ఎస్.వీ.ఎన్ ఫ్లాష్ మాబ్ ప్రత్యేక నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఎస్.వీ.ఎన్ మాసివ్ డాన్స్ పర్ఫామెన్స్ విద్యార్థులను ఉర్రూతలూగించింది. డిజిటల్ స్కూల్ నూతన సంవత్సరాన్ని ఆవిష్కృతం చేసిన వినూత్న ఫ్లాష్ మాబ్‌తో కార్యక్రమాలు మొదలయ్యాయి. విద్యార్థులు మరియు సిబ్బంది అద్భుతంగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం మైమరిపించింది. ఈ వేడుకను ఎస్.వీ.ఎన్ ఫౌండర్ కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి మరియు డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ హాజరై విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. దాంతో కార్యక్రమాలు వినూత్న ఆకర్షణగా నిలిచాయి.

### ఫ్లాష్ మాభ్ తో జోష్

ఫ్లాష్ మాబ్ అనంతరం ఆసక్తికరమైన ఆటను నిర్వహించారు. ఇందులో విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ట్యాగ్‌లైన్ల ఆధారంగా గుర్తించాలని కోరారు. ఈ ఆట విద్యార్థులలో మరియు ఉపాధ్యాయులలో ఉత్సాహాన్ని నింపింది.

దీనికి తోడు, ఇంట్రా-స్కూల్ పోటీ విజేతను ప్రకటించడం వేడుకలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. వినూత్న ఎలిమినేషన్ ఫార్మాట్‌ను అనుసరించిన ఈ పోటీ ప్రేక్షకులను ఉత్కంఠభరితంగా నిలిపింది. తుది పోటీలో, శాంతి గ్రూప్ స్వల్ప తేడాతో సేవా గ్రూప్‌పై విజయం సాధించింది. ట్రోఫీని శాంతి గ్రూప్ కోఆర్డినేటర్ ఎండి యూసుఫ్ గ్రూప్ లీడర్ తో కలిసి అందుకున్నారు.

### సందడి, సంతోషంతో ముగిసిన వేడుకలు

వేడుకల ముగింపు సందర్భంగా విద్యార్థులు అందరూ కలసి నిర్వహించిన కేక్ కట్టింగ్ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఆపై విద్యార్థుల ఘన నృత్య ప్రదర్శనతో ఈ వేడుక మరింత ప్రభావవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం సృజనాత్మకత, స్నేహభావం మరియు సంబరాలకు ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్, ఎస్.వీ.ఎన్ వండర్ కిడ్స్ స్కూల్ నిబద్ధతను ప్రతిబింబిస్తూ, విద్యార్థులకు మంచి స్ఫూర్తిని అందించగలిగింది. 2025ని ఆనందకరంగా ప్రారంభించిన ఈ వేడుక అందరికీ గుర్తుండిపోయే విధంగా నిలిచింది.




### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

న్యూ ఇయర్ సందర్భంగా మధ్యాహ్నం ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు అర్ధరాత్రి 12:30 వరకు కొనసాగాయి విద్యార్థులు ఆటపాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా పేరెంట్స్ కూడా జత కలిసి వారితో కలిసి నృత్యాలు చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించారు. స్వచ్ఛత, సేవా, శాంతి, సత్య గ్రూపుల విద్యార్థుల హంగామాతో పాటు... స్కూల్ క్యాబినెట్ కూడా తమ యొక్క పూర్తిస్థాయిలో టాలెంటును ప్రదర్శించారు.

### ప్రత్యేక ఆకర్షణగా వండర్ కిడ్స్ స్వాగతం

2025 న్యూ ఇయర్ కు స్వాగతం పలుకుతూ వండర్ కిడ్స్ ప్లే స్కూల్ స్టూడెంట్స్ స్టాఫ్ రంగురంగుల పూలతో అలంకరించారు. వండర్ కిడ్స్ వెల్కమ్ అంటూ పూలతో గీసిన ప్రత్యేక ఆర్ట్ పేరెంట్స్ ను ఎంతగానో ముచ్చటపడేలా చేసింది.














